---

సంచారమే, సంచారమే ఎంతో బాగున్నది దీనంత ఆనందమెదున్నది,

సంచారమే ఎంతో బాగున్నది. సేద దీర సెరువు గట్టున్నది నీడ కోసం సింత సెట్టున్నది,

జోలనూపే గాలి పిట్టున్నది గుర్తులేని గుడ్డి నిదురున్నది

బరువు దిగిన గుండె భలే వున్నది బరువు దిగిన గుండె భలే ఉన్నదీ.

సంచారమే ఆహా సంచారమే ఎంతో బాగున్నది దీనంత ఆనందమెదున్నది,

సంచారమే ఎంతో బాగున్నది.

సిప్పోలె మోదుగు దోప్పున్నది సిటారు కొమ్మన తేనె పట్టున్నదీ

జోపితే జోరైన తీపున్నదీ, జోపితే జోరైన తీపున్నదీ ఆ రూపులేనాకలి సూపున్నది

ఆకలంత అద్రుష్టమేదున్నది, ఆ.. ఆ జ్ఞాన ఆకలంత అదృష్టమేదున్నది.

సంచారమే, సంచారమే ఎంతో బాగున్నది దీనంత ఆనందమెదున్నది,

సంచారమే ఎంతో బాగున్నది.

పండు పండిన జామ పండ్లున్నవి, తెంచుకుంటే నోటికింపున్నాయీ,

సేదు గింజలేవో దాగున్నవి ఆ సేదు గింజలేవో దాగున్నవీ నమిలేకొద్ది తీపినిస్తున్నయీ ,

దారి భత్యం తెరువు లేకున్నది, దారి భత్యం తెరువు లేకున్నది, రాలి పడ్డవి రాసులుగానున్నవి.

సంచారమే గాన సంచారమే జ్ఞాన సంచారమే ధ్యాన సంచారమే శూన్య సంచారమే ఎన్తో బాగున్నది.

సంచారమే ఎంతో బాగున్నది దీనంత ఆనందమెదున్నది, సంచారమే ఎంతో బాగున్నది.

కిరిటమేమో భారమై ఉన్నది దీన్ని కిందేసితే బరువు దిగుతున్నదీ దీన్ని కిందేసితే నడక భలే ఉన్నది,

శేప్పులు లేకున్నా మేలున్నవీ, శేప్పులు తెగిపొఇన మేలున్నవీ, ముండ్ల తుప్పలేవో తెలిసిపోతున్నవీ,

కాలి మట్టికేదో మహిమున్నదీ, కాలి మట్టికేదో మహిమున్నదీ, తేళ్ళు పురుగులు తొలగి పోతున్నవీ

సంచారమే, సంచారమే ఎంతో బాగున్నది దీనంత ఆనందమెదున్నది, సంచారమే ఎన్తో బాగున్నది.



Contributed By: Phanindra Bharadwaj Pingali

www.telugulyrics.org

---

ఊరీ ఊరీకి దారులేరున్న ఈ ఊటలోలె బాతులొస్తున్నాయి ఊటలోలె పాటలొస్తున్న ఈ,

ఊరీ ఊరీకి దారులేరున్న ఈ వుటలోలె బాతులొస్తున్నాయి

బాటపక్క పూలు వింటున్నాయి ఆహ బాటపక్క పూలు వింటున్నాయి

www.telugulyrics.org